## వేసవిలో దొంగలతో జాగ్రత్తగా ఉండాలి

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

వేసవి కాలంలో దొంగతనాల నివారణకు అన్ని చర్యలు చేపట్టామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. గురువారం సిపి మాట్లాడుతూ వేసవి కాలం..పెరిగిన ఎండలు..పిల్లలకు సెలవులు ఉండడంతో ప్రజలు ఊళ్లకు వెళతారని, ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంట్లో నుండి బయటకు వెళ్లే ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు ఇంటి నెంబర్, చిరునామా,ఫోన్ నెంబర్‌తో పాటు సంబంధిత వివరాలను దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 'నేను సైతం' ద్వారా 7 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, దీంతో ఎన్నో కేసులను ఛేదించినట్లు వివరించారు. గ్రామాలలో, పట్టణాలలో కొత్తగా, అనుమానాస్పదంగా కనిపించేవారి గురించి 100, 8712667100నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## సిఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

**కంగ్టి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

సంగారెడ్డి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి), టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలరెడ్డి దంపతుల కుమార్తె నిశ్చితార్థం వేడుకలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. సిఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికినవారిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్, జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా డిసి కమిటీ సభ్యులు ప్రకాష్‌రాథోడ్‌లు పూల బొకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.





భూభారతిపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

### భూభారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం నాగల్‌గిద్దలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ క్రాంతి, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారంతోపాటు ధరణికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అనేక భూ అక్రమాలు జరిగాయని గుర్తు చేశారు.

**తహసీల్దార్ కార్యాలయం తనిఖీ...**

నాగల్‌గిద్దలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మండల వనరుల కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్,ఇంచార్జి తహసీల్దార్ శివక్రిష్ణ,ఎంపిడిఓ మహేశ్వరరావు, ఎంఈఓ మన్మథ కిషోర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### బోరంచ పోచమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**-ఆలయంలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు**

**మనూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచలో కొలువుదీరి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న బోరంచ పోచమ్మ ఆలయాన్ని గురువారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ డి.మాధురి, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరుకాగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు శ్రీకాంత్‌స్వామి, నాగస్వామి వేదమంత్రాల వల్లిస్తుండగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు అమ్మవారి ఫోటోను బహుకరించారు.

### రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ నగేష్

**టేక్మాల్, 24 ఏప్రిల్ ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏలకుర్తి, శేరి పల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైసు మిల్లులకు తరలించాలన్నారు. అకాలవర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని అధికారులు అప్రమత్తమై, కొనుగోలు కేంద్రాల వద్ద కూలీల కొరత లేకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసిరాం, ఆర్ఐ శ్రీకాంత్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నర్సింలు పాల్గొన్నారు.

### కనుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



తుల్జా భవాని ఆలయంలో పార్వతీ పరమేశ్వరు కళ్యాణం దృశ్యం

**పుల్కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దారెడ్డిపేటలో వెలిసిన తుల్జా భవాని మాత ఆలయ 32వ వార్షిక ఉత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు శివపార్వతుల పల్లకి సేవను నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకుల నేతృత్వంలో జేగపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి సార శివకుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### ఆర్అండ్‌బి రోడ్డును పరిశీలించిన సిఈ రాజేశ్వర్‌రెడ్డి

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వే ప్లైఓవర్ వంతెన, ఆర్అండ్‌బి రోడ్డును గురువారం రోడ్డు భవనాల చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. రైల్వే ప్లైఓవర్ వంతెన నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను రాజేశ్వర్‌రెడ్డి ఆదేశించారు.



రైల్వే ప్లైఓవర్ బ్రిడ్జిని పరిశీలస్తున్న చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి

## 'భూభారతి'తో భూసమస్యలు పరిష్కరించుకోవాలి

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో తీసుకొచ్చిన ధరణి చట్టం ద్వారానే భూముల పంచాయితీలు పెరిగాయని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని పోతారం(ఎస్)లోని శుభంగార్డెన్‌లో నూతన ఆర్‌వోఆర్ చట్టం భూభారతిపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మనుచౌదరితోపాటు మంత్రి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల భూములకు ప్రభుత్వం రక్షణగా ఉండేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గతంలో భూముల వివరాలు గ్రామాల వారీగా హద్దులు చెప్పే పెద్దమనుషులు ఉండేవారని ఆ సమయంలో మాటకు విలువ ఎక్కువ ఉండేదన్నారు. భూముల కొనుగోలు సందర్భంలో సాధా బైనామానాల మీద రాసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకునే వారని కానీ ప్రస్తుతం భూముల ధరలు పెరగడం వల్ల అన్న తమ్ముళ్ల మధ్యే పంచాయితీలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. భూభారతి చట్టం ద్వారా ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా దరఖాస్తు చేసుకుని పరిష్కరించుకోవచ్చున్నారు. భూ తగాదాలు ఉన్న వారు కోర్టుల చుట్టూ కాకుండా తహసీల్ధార్, ఆర్డీవో, కలెక్టర్‌ల ద్వార పరిష్కరించుకునే అవకాశం ఉందని



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పేర్కొన్నారు. ధరణి ద్వార దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది సమస్యలు ఉన్నాయని దరఖాస్తులు పెట్టుకున్నారని అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించినట్లు తెలిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని అలా చేస్తే ఆ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వాడుకుంటుందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం ద్వార భవిష్యత్తులో భూముల పంచాయతీలు ఉండవని స్పష్టం చేశారు.

**అక్కన్నపేటలో...**

అక్కన్నపేటలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలసి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరని ద్వార ఎంతో మంది రైతులకు నష్టం జరిగిందని రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతోనే ఈ నూతన చట్టాని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి వారి అభిప్రాయాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్యవర్మ, మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి,వైస్ చైర్మెన్ బంక చందు, ఆర్డీవో రాంమూర్తి, తహ సీల్దార్ తదితరులు ఉన్నారు.





కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీ సెంటర్లకు సెలవులు ప్రకటించాలి

### అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి,సిఐటియూ ఉపాధ్యక్షురాలు పద్మ

**సిద్దిపేట ప్రభాతరవ్తా ప్రతినిధి**

అంగన్‌వాడీ సెంటర్లకు మే నెల పూర్తిగా సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం పద్మ డామాండ్ చేశారు. గురువారం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్ల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఎండా కాలం సందర్భంగా ఎండలు విపరీతంగా కొడుతున్న నేపథ్యంలో ఆరోగ్యాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాంశాలలతో సమానంగా ఒక పూట బదుని నిర్ణయించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎండల తీవ్రత పెరిగిన దృష్ట్యా తమకు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే సెలవు దినాలను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి,జిల్లా సహాయ కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి,సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, వీరమణి, శారద, కళావతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎంఈవో

**మిరుదొడ్డి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌బాబు విద్యార్థులకు చేతిరాత, యోగా, డ్యాన్స్, పాటలు, చిత్రలేఖనం లాంటివి నేర్పించేందుకు సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ సెలవులను వృథా చేయకుండా ప్రతీ విద్యార్థి ఈ క్యాంపులో పాల్గొని శిక్షణ పొందాలన్నారు. శిక్షణ శిబిరం పది రోజుల పాటు ఉంటుందన్నారు.కార్యక్రమంలో చెప్యాల స్కూల్ కాంప్లేక్స్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, కృష్ణ, రాజేశ్వర్, జాషువా తదితరులు ఉన్నారు.

## 'భూభారతి'తో నెల రోజుల్లో భూసమస్యలు పరిష్కారం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**నిజాంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి 2025పై రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆర్డీవో రమాదేవి హాజరై జ్యోతి ప్రజ్వలనతో చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ అనుకూలంగా ఉండే విధంగా భూ భారతి తీసుకొచ్చిందని, భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి వీలుగా ఉందని, ప్రజావాణిలో ధరణిలో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు.. ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చు. భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు.





మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసీల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీఓ రాజిరెడ్డి, వ్యవసాయాధికారి సోమలింగారెడ్డి, ఆర్ఐలు ప్రీతి, ఇమాద్,ఏపీఎం ప్రవీణ్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,డిపిఆర్ఓ రామచంద్ర రాజు, కాంగ్రెస్ నాయకులు పంచ మహేందర్, నసిరుద్దీన్, లింగం గౌడ్,వెంకటేష్‌గౌడ్ రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సోమల మహేష్ ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, వివిధ గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## మట్టి స్నానంతో చర్మ రోగాలు మాయం

### యోగా ఆచార్యులు సిద్ధిరాములు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**



మట్టి స్నానం చేస్తున్న దృశ్యం

మట్టి స్నానంతో చర్మరోగాలు మాయమౌతాయని యోగా ఆచార్యులు సిద్ధిరాములు అన్నారు.గురువారం రోజున జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ సమీపంలో యోగా గురువు పెద్ది మనోహర్,శివ శ్రీనివాస్, ఎలిగేటి కృష్ణమూర్తి నేతృత్వంలో మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. మొదట ఈ కార్యక్రమానికి వచ్చిన వారితో వారు యోగాసనాలు వేయించారు. అనంతరం మట్టి స్నానం చేయించారు. మట్టి స్నానంతో శరీర ఉష్ణోగ్రత తగ్గించబడడంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సంక్షేమ యోగా సభ్యులు ప్రభుదాస్, శివ శ్రీని వాస్, రంగాచారి, భాస్కర్‌రవి, మురళి, కృష్ణ, రవీందర్, సురేష్ ఉన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**గజ్వేల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులుగా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నప్రసాదం అందజేస్తున్నారు. మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని, గజ్వేల్‌లో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా కొనసాగుతున్నాయన్నారు. బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న భక్తులకు ఆ దేవదేవుని కరుణ కటాక్షాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## ఆర్‌వైవి లబ్దిదారుల ఎంపికను ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాజీవ్ యువ వికాసం(ఆర్‌వైవి) లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సంబంధిత అధికారులతో పాటు బ్యాంకు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం వివిధశాఖల అధికారులతోపాటు బ్యాంకర్లతో ఆర్‌వైవి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం ఆర్‌వైవి పథకం తీసుకవచ్చిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీశాఖల ద్వారా దాదాపు 60 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిలో నుంచి జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం శాఖల వారీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. ఈనెల 25న మండల స్థాయిలో ఎంపిడిఓలు,బ్యాంకారులు సమావేశం నిర్వహించి బ్యాంకుల వారీగా దరఖాస్తులను స్క్రూటిని నిర్వహించాలన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. బ్యాంకర్లు ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను మే 21లోగా కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అధికారులు పాల్గొన్నారు.

## పహల్గాం నిందితులను ఉరితీయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ, అత్తు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** పహల్గాం నిందితులను వెంటనే గుర్తించి బహిరంగంగా ఉరితీయాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ నాయకులు జమ్మూకశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై అతి దారుణంగా పేర్లు అడుగుతూ తుపాకితో కాల్చడంలో 27 మందికిపైగా పర్యాటకులు మృతి చెందినందులకు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. అనంతరం బ్లాక్ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకూ ఉగ్రవాదుల అరాచకం పెరిగిపోతుందన్నారు.ఉగ్రవాద సంస్థలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న పాకిస్తాన్‌కు ప్రపంచ దేశాలు సహాయ నిరాకరణ చేయాలన్నారు. పహల్గాంలో తీవ్రవాదులు దాడి చేస్తారని కేంద్ర నిఘా సంస్థలు హెచ్చరించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మోడీ ప్రభుత్వంలో జమ్మూ కశ్మీర్‌తో దేశ ప్రజలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. పహల్గాంలో అభం శుభం తెలియని అమాయక ప్రజలను నవ వధువులను ఉచకోత కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్‌రావు, సాకి అనంద్, ఎల్లం యాదవ్, వహీద్‌ఖాన్, సాంబమూర్తి, గయాజుద్దీన్, ఖలీం, మెరుగు రాజు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో ముష్కరుల ఆటకట్టిస్తాం

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ముష్కర ముఠాల అటకట్టిస్తామని..రాబర్ద్‌వాద్రా మతి భ్రమించి మాట్లాడుతున్నారని మెదక్ ఎంపి రఘునందన్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాతబస్తీలో అభివృద్ధి జరగకపోవడం ఎంఐఎం పార్టీ, ఓవైసీ కుటుంబమేనని ఆరోపించారు. రాజ్యాంగంలో రాముడు, కృష్ణుడు, బొమ్మలు, భగవద్గీత ప్రస్తావన ఉంటాయని తెలియని మూర్ఖులు రాజ్యాంగం పుస్తకం పట్టుకొని దేశంలో హింసను ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నారని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఆరోపించారు. హిందూ సమాజంపై జరుగుతున్న దాడి విషయంలో కమలహాసన్, ఉదయనిధిమారన్, స్టాలిన్, ప్రకాష్‌రాజ్‌లాంటి సూడో మేధావులు ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. ఈ సూడో మేధావులను సోషల్ బైకాట్ చేయాలన్నారు. హిందు సమాజంపై జరుగుతున్న దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

భారతదేశాన్ని మత ప్రాతిపదికన విభజించాల్సి వస్తే చివరి ముస్లిం వరకు పాకిస్తాన్‌కు పంపించాల్సి దేనని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే చెప్పాడని ఆయన గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ అమెరికా లాంటి దేశాలకు విదేశాలకు పర్యటనకు వెళ్తారో దేశంలో హింసను ప్రజ్వలింప చేసేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. అమెరికా ఉపాధ్యక్షులు దేశంలో పర్యటిస్తున్న సమయంలో దేశ శాంతి లేదని చెప్పేందుకు ఓ ప్రయత్నం జరిగిందని తీవ్ర స్థాయిలో ఆరోప ణలు చేశారు.

27 మంది అమాయకులపై ముష్కరులు దాడికి పాల్పడితే నోరు మెదపని పార్టీలు, సూడో మేధావులుపై హిందూ సమాజం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మదరసాలపై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాల న్నారు. సమావేశంలో వంగ రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు



బ్లాక్ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## నీటి సంపులో పడి యువకుడి మృతి

**ములుగు, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన ములుగు మండలం తునికి బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామానికి చెందిన బద్దం బలవంతరెడ్డి(34) వ్యవసాయ భూమివద్దగల నీటి సంపులో ఉన్న మోటార్ నడవకపోవడంతో దానిని చూడడానికి సంపులోకి వంగి చూస్తుండగా ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు. దీంతో అతని తమ్ముడు బద్దం కోటిరెడ్డి అక్కడికి వెళ్ళి చూసి వారి తండ్రి బుచ్చిరెడ్డికి తెలుపగా అక్కడికి చేరుకొని ఇద్దరు కలిసి బలవంతరెడ్డిని సంపులో నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు బలవంతరెడ్డి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య అనూషతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.



స్కూల్ యూనిఫామ్‌ను పరిశీలిస్తున్న డీఈవో శ్రీనివాస్

## జూన్ 1లోగా విద్యార్థులకు యూనిఫామ్ అందాలి

### డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

**చేర్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జూన్ 1వ తేదీలోగా విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలని డిఇవో ఈ.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని వీరన్నపేట గ్రామంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫామ్స్ కుట్టే కేంద్రాన్ని డీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోపే యూనిఫామ్స్ కుట్టడం పూర్తి చేసి పాఠశాలలకు అందేలా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఇవో రచ్చకిష్టయ్య, పి.కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన



ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**చేర్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక ప్రజలను ఉగ్రవాదులు చంపేయడాన్ని చేర్యాల న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. గురువారం న్యాయమూర్తి కృష్ణతేజ్‌తోపాటు కోర్టు సిబ్బంది వారికి ఘనంగా నివాళులర్పింగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరెళ్ల వీరమల్లయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్




మెదక్‌లో క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తున్న బిజెపి నేతలు

**మెదక్ అర్బన్ 24 ఏప్రిల్ ప్రభాతవార్త:** కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసన తెలుపుతూ తీవ్రవాదుల దాడిలో మృతి చెందినవారికి అశ్రునివాళులర్పిస్తూ మెదక్‌లో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్, హవేలీ ఘనాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు నల్లాల విజయ్, ప్రభాకర్, మధు, రంజిత్ రెడ్డి, నాగరాజు, శివ, రాము, ఆంజనేయులు, బిజెపి నాయకులు కార్యకర్తలు హిందూ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారామ ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవం

### -అగ్నిగుండం దాటిన భక్తులు..వైభవంగా గరుడ వాహన ఊరేగింపు



పట్టణ పురవీధుల్లో గరుడ వాహన ఊరేగింపు దృశ్యం

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 5 గంటలకు భక్తులు అగ్నిగుండం దాటడం జరిగింది. అనంతరం గరుడ వాహన ఊరేగింపును పురవీధుల్లో నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటలకు భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు మహాప్రసాదం అందజేశారు. రాత్రి 7.50 గంటలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాంపేటలో 'బేటీ బచావో భేటీ పడావో'

### పోషకాహారం, బాల్య వివాహాలపై అవగాహన

**నిజాంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం రోజున శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ, బేటీ బచావో భేటీ పడావోకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్ రమ్యశ్రీ, ఐసిడిసి సూపర్‌వైజర్ స్వరూప హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకహారం వలన కలిగే లాభాలు ఆడపిల్లల పైన జరిగే అఘాయిత్యాల,బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలకు పోషకాహారం బాలామృతం వంటి బలమైన ఆహారపదార్థాలను అందించి అంగన్వాడి సెంటర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం, సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, ఎంపీఓ ప్రవీణ్, చేగుంట సిడిపిఓ షైనీ, భారతి, జిల్లా కోఆర్డినేటర్ సంతోష్, కార్యదర్శులు నర్సింలు, వెంకట నరసింహారెడ్డి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు

# రోజు రోజుకు బయటపడుతున్న ఆర్‌పిల మోసాలు

### న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు నెహ్రూ మహిళా గ్రూపు సభ్యుల వినతి

**గజ్వేల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన ఆర్‌పి కృష్ణలీల, మంజుల చేసిన మోసాలు రోజురోజుకు బయటపడుతున్నాయి. మొన్న శివ శంకర్ గ్రూపు, నిన్న సావిత్రి గ్రూపు, నేడు నెహ్రూ మహిళా గ్రూపు సభ్యులు ఆర్‌పిలు కృష్ణలీల, మంజుల చేసిన మోసాలను బయటపెడుతున్నారు. గురువారం నెహ్రూ మహిళా గ్రూపు సభ్యులు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు, స్థానిక సిఐ సైదాకు వారిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ మహిళా గ్రూపుకు సంబంధించిన వారికి రూ.20 లక్షల రుణం మంజూరుకావడం జరిగింది. అందులో దయ్యాల మమతకు రూ.4 లక్షలు లోన్ శాంక్షన్‌కాగా ఆమొత్తాన్ని కృష్ణలీల, కర్ణాల మంజుల తమ ఖాతాల్లోకి జమ చేయించుకున్నారు, అలాగే బి.మల్లికాంబకు రూ.2 లక్షలు మంజూరు కాగా రూ.లక్ష తమ అకౌంట్లలోకి జమ చేసుకున్నారు. డి.రేణుకకు రూ.2 లక్షలు రాగా మొత్తం కృష్ణలీల, కర్ణాల మంజులలు వారి అకౌంట్లలో జమ చేసుకున్నారు. కె.ఉమారాణికి రూ.2 లక్షలు రాగా ఇట్టి డబ్బులను వారి అకౌంట్లలో జమ చేసుకున్నారు. అలాగే దివ్యభారతి రూ.2 లక్షలు, శ్వేతకు రూ.2 లక్షలు శాంక్షన్ కాగా అందులో నుండి రూ.60వేలు డ్రా చేయించుకొని ఇంకో కొత్త వ్యక్తిని గ్రూపులో చేరుస్తున్నామని మంజుల అనే కొత్త మెంబర్‌కు రూ.40వేలు ఇవ్వడం జరిగింది. గుంటుకు లక్ష్మికి రూ.2 లక్షలు మంజూరు కాగా ఆ నగదును బ్యాంకులోనే జమ చేయడం జరిగింది. స్వప్నకు రూ.2 లక్షలు రాగా లక్ష రూపాయలు బ్యాంక్‌కు రిటర్న్ చేయడం జరిగింది. షహీనాబేగంకు రూ.2 లక్షలు రాగా వాటిని సైతం కృష్ణలీల వారి ఖాతాల్లోకి జమ చేసుకున్నారు. రాళ్లబండి ఉపేంద్రమ్మకు రూ.2 లక్షలు మంజూరు కాగా కృష్ణలీల, కర్ణాల మంజుల తమ అకౌంట్లలోకి పంపించుకున్నారు. ఈ గ్రూపుకు గత రెండు సంవత్సరాల క్రితం రూ.20 లక్షలు లోన్ సాంక్షన్ చేయడంతో ఆర్‌పి కృష్ణలీల, మంజులలు గ్రూపు సభ్యులకు తెలియకుండా ఆమె ఖాతాలో మళ్లించుకోవడంతో విషయం తెలిసిన గ్రూపు సభ్యులు బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్, సిఐలను కలిసి తాము మోసపోయినట్లు తెలిపారు. న్యాయం చేసి బ్యాంకులో మాకు రుణం లేకుండా చేయాలని వారు కోరారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నెహ్రూ మహిళా గ్రూపు సభ్యులు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నర్సాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం ఎల్లారెడ్డిగూడా తండాలో చోటు చేసుకుంది. ఎస్ఐ బి లింగం కథనం ప్రకారం... ఎల్లారెడ్డిగూడ తండాకు చెందిన నేనావత్ జహంగీర్(35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అప్పులు అధికం కావడంతో ఆర్థిక పరిస్థితి బాగా లేనందున అప్పులు ఏ విధంగా తీర్చాలని మనస్థాపం చెంది ఈనెల 12న సాయంత్రం తన పొలం వద్ద గుర్తుతెలియని పురుగుల మందు తాగి అక్కడే పొలం వద్ద అపస్మారక స్థితిలో పడిపోయాడని తెలిపారు. ఈ మేరకు గమనించిన కుటుంబ సభ్యులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన .పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి లోగల వెల్నెస్ ప్రైవేట్‌ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ నేనావత్ జహంగీర్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు

## ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో నంబిగురుస్వామి అధ్యయనోత్సవాల్లో ఆయన గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈనెల 21 నుండి ఆరాధన, తోళ్ళకోత్సవం, తీర్థప్రసాద వితరణతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 22న మంగళవారం నవమి అధ్యయనోత్సవం, ద్రావిడ వేద పారాయణము, ఆరాధన, విష్ణుసహస్రనామపారాయణం తీర్థప్రసాద వితరణ, 23న బుధవారం దశమి శ్రీనమ్మాళ్వార్ల వైకుంఠోత్సవం, గరుడసేవోత్సవం, చిట్టిగిద్దగ్రామం నుండి బయలుదేరి నవాబుపేట, ఎత్రాజ్‌పల్లి, మీదుగా తిమ్మారెడ్డిపల్లి మఠంలోనికి చేరుకుంది. 24 గురువారం ఏకాదశి తిమ్మారెడ్డిపల్లి మంతపంలో ఆరాధన తీర్థప్రసాదం, అన్నదానం, 25న గరుడసేవ మఠం నుండి బయలుదేరి చిట్టిగిద్దగ్రామానికి చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసి చర్మన్ గీతా సింగ్, మాజీ జడ్పిటిసి జయమ్మ మాజీ ఎంపిటిసి పద్మానాగిరెడ్డి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, దర్మయ్య, రవికాంత్, ఏఎంసి డైరెక్టర్లు నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ గ్రంధాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి నాయకులు రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లరిబ్బన్‌ను ధరించి నినాదాలు చేస్తూ ఎదులాబాద్ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ జరిపారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి దేశ ఆత్మపై జరిగిందని, మతాన్ని ఆధారంగా చేసుకొని అమాయకులపై దాడి చేయడం మానవ సమాజాన్ని తలదించేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన ప్రభుత్వాలు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఏప్రిల్ 24) :** రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు విద్యావ్యవస్థను గాలికి వదిలేశాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డిజిల్లా 26వ మహాసభలను షాద్‌నగర్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. మహాసభలకు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిస్తుందన్నారు. ఆమన్‌గల్ కేంద్రంలో నేటికీ ప్రభుత్వ కళాశాల అసంపూర్తిగా ఉందని, విద్యార్థులు, చెట్ల కింద, ఆరుబయట చదువుకునే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. విద్యారంగం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని కోఠారి కమిషన్ చెప్పిందని, కానీ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతందన్నారు. ఈ సందర్భంగా 21 మందితో జిల్లా కమిటీని, 9 మందితో కార్యదర్శివర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేవై ప్రణయ్, బి.శంకర్, ఉపాధ్యక్షులుగా మస్కు చరణ్, వడ్ల శ్రీకాంత్, గుండె శివ, ఏర్పుల తరంగ్, సహాయ కార్యదర్శిగా అరుణ్, మద్దెల శ్రీకాంత్, మీసాల స్టాలిన్, జిల్లా కమిటీ సభ్యులుగా బి.వంశీ, శ్రీనివాస్, విప్లవ కుమార్, తనీష్, ప్రణవ్, శివ, తరుణ్, రాము, చరణ్, ఎంపికైనట్లు తెలిపారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## భూభారతితో భూమి రికార్డులను సరిచేసుకోవచ్చు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**వెల్దుర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూముల కోసం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం వెల్దుర్తిలోని రైతువేదికలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో రికార్డుల సవరణ చేయడానికి ఆప్షన్ ఉందన్నారు. ధరణిలో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదని ఇప్పుడు సరిచేసుకోవచ్చని చెప్పారు. నెల రోజుల్లో భూ పరిష్కారాలు చేసుకోవచ్చని భూమి అంటేనే ఆత్మగౌరవం అని అన్నారు. మ్యూటేషన్. రిజిస్ట్రేషన్‌లాంటివి తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కృష్ణ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పేద రైతులకు సన్నబియ్యం వరం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి



రైతు ఇంట్లో భోజనం చేస్తున్న సుహాసినిరెడ్డి

**వెల్దుర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం పేద ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు సన్నబియ్యాన్ని సద్విని చేసుకోవాలని ఉద్దేశంతో పంపిణీ చేయడం జరిగిందనిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా గురువారం నాడు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారిన తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు సన్నబియ్యం నథకం ను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో పాల్గొననవర నాయకులు నరేందర్ రెడ్డి. నరసింహారెడ్డి. మల్లేశం ఆందరు కలిసి గ్రామంలోని సత్తయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం భోజనాన్ని చేశారు.

## నర్సాపూర్‌లో విద్యార్థిని అదృశ్యం

**నర్సాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

పట్టణంలో ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాల్లో ఎస్సై బి లింగం కథనం ప్రకారం వివరాలు...... నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కంజర్ల నారాయణ కూతురు విద్యార్థిని కంజర్ల కృష్ణవేణి (19 )ఈనెల 23 న తమ కుటుంబ సభ్యులంతా నర్సాపూర్ లోని అన్నపూర్ణ హాస్పిటల్ కి వచ్చారని తెలిపారు. ఈ మేరకు ఆసుపత్రిలోకి వచ్చినఅనంతరం విద్యార్థిని తల్లి కంజర్ల చంద్రకళ ఆసుపత్రి లోపలికి పోగా అక్కడే రిసెప్షన్ లో విద్యార్థిని కృష్ణవేణి కూర్చున్నట్లు తెలిపారు. తల్లి చంద్రకళతో పాటు కుటుంబ సభ్యులందరూ హాస్పటల్ నుంచి బయటకు రాగా కూతురు కృష్ణవేణి కనిపించలేదు. దీంతో కంగారుపడి చుట్టుపక్కల ప్రదేశాల్లో స్నేహితుల వద్ద బంధువుల వద్ద వెతికిన ఇప్పటివరకు ఆచూకీ లభించలేదన్నారు. దీంతో విద్యార్థిని కృష్ణవేణి నీ తల్లి చంద్రకళ తండ్రి నారాయణ నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన విద్యార్థిని కృష్ణవేణి తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బి లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# టేక్మాల్‌లో ప్రజా పాలన కేంద్రం జాడెక్కడ..?

**టేక్మాల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలు కోసం రేవంత్ సర్కార్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయంతెలిసిందే. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టి మండల కేంద్రాల్లోనప్రజా పాలన కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడ ఆపరేటరు లేదు. ఇది మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ప్రజా పాలకులు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజాపాలన నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి నేరుగా అధికారులు దరఖాస్తులు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ దరఖాస్తులు ఎక్కడ దొరుకుతాయి. ఎలా నింపటం దానికి ఏ ఏ డాక్యుమెంట్లు అవసరం లాంటి సందేహాలు ప్రజల్లో ఉంటాయి. ఒక్కో పథకానికి ఒక్కో అప్లికేషన్ పెట్టుకోవాల్సిన అవసరం లేకుండా అన్నింటికీ ఒకే దరఖాస్తు పెట్టుకునేలా సిద్ధం చేసింది. ఆ తర్వాత వరుసగా మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సింది. ఏ పథకానికి దరఖాస్తు చేయాలనుకుంటే మండల కేంద్రాల్లోనఉన్న ప్రజా పాలన కేంద్రాలకు అర్హులైన లబ్దిదారులు ఆ పథకంకింద అడిగిన వివరాలను అందులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇచ్చే దరఖాస్తులను స్వీకరించి అన్‌లైన్ చేసి వారి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ఉంచిన కేంద్రం అని చెప్పాలి. కాగా ఆ కేంద్రాన్ని ఎత్తేసి నామ మాత్రంగా కార్యలయంలోనే ధరఖాస్తూలు స్వీకరిస్తు మమా అనిపిస్తున్నారని, దేవుడు వరం ఇచ్చిన పూజారి కరుణించిన చందంగా అధికారుల తీరు అస్తవ్యస్తమై ప్రభుత్వ లక్ష్యన్ని నీరుగారుస్తుందని నాయకులు మండిపడుతున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షణ లేక పోవడంతో, టేక్మాల్ మండల పరిషత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యపు విధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని పలువురు నేతలు అంటున్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎవరికివారే యమున తీరే అన్న విధంగా కొనసాగుతుందని అనుకుంటున్నారు. మండల పరిషత్ కార్యాలయం లో అసలు ఏం జరుగుతుందని జిల్లాస్థాయి అధి కారులు సమగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని కోరుతున్నారు.






గెలుపొందిన జట్టుకు బహుమతి అందజేస్తున్న బట్టు అంజిరెడ్డి

## యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### -డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**ములుగు, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. ములుగులో 15 రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగియగా ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొనగా గజ్వేల్ మండలం క్యాసారం జట్టు విజేతగా నిలిచింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు ట్రోఫీతో పాటు రూ.30వేల నగదు, రన్నర్ జట్టుకు రూ.20వేల నగదు బహుమతిని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి చేతుల మీదుగా నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింగ్, తోట కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దండే కరుణాకర్‌రెడ్డి, బలవంత రెడ్డి, సంతోష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది : ఎఎస్ఐ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ మనెమ్మ

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని హుస్నాబాద్ ఏఎస్ఐ మనెమ్మ అన్నారు. గురువారం రోజున పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనదని, ఈ సమయంలో చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని లేదంటే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు అకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల కష్టాలను మరిచి పోవద్దన్నారు. వారికి ఎలాంటి అవసరాలు వచ్చినా లోన్ యాప్స్ ద్వార లోన్లు తీసుకోవద్దని, బెట్టింగులు, మద్యపానం, దూమపానం, గంజాయి లాంటి వ్యసనాలు ఆరోగ్యానికి హానికరమని, వాటికి బానిస కావద్దన్నారు. ప్రతీ విద్యార్థి వారికి ఉన్న హక్కులను చట్టాలను గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత తల్లితండ్రులతో పాటు అధ్యాపకులకే ఉంటుందని గుర్తు చేశారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, నిబంధనలు ఉల్లగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మహిళలను ఉద్దేశపూర్వకంగా వెంబడించిన ఇబ్బందులకు గురిచేసినా 100, 8712667434 నంబర్లకు సంప్రదించి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, కృష్ణ ఉన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

### తహసీల్దార్ రజనికుమారి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రజనికుమారి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రామాయంపేట తహసీల్దార్ రజనికుమారి సూచించారు. గురువారం నాడు రామాయంపేట మండల పరిధిలోని పలు కొనుగోలు కేంద్రాలను మండల ఎమ్మార్వో రజనీకుమారి పరిశీలించారు. మండల పరిధిలోని అక్కన్నపేట్, కోనాపూర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

## ఘనంగా శ్రీసత్యసాయిబాబా ఆరాధనోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** పట్టణంలో గురువారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా ఆరాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయము ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన చేసారు. అనంతరం మందిరంలో స్వామివారికి అభిషేకం, అష్టోత్తరములతో నిర్వహించారు. భక్తులందరూ కలిసి స్వామివారి సాయి గాయత్రితో తండులార్చన చేశారు. ఉదయం నుంచే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంతేకాకుండా 11 గంటలకు రాములు ఆయుర్వేద ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లుతో పాటు స్వామి ఫోటో పంపిణీ చేశారు. మధ్యాహ్నం రామాయంపేట బస్టాండ్ లో నారాయణ సేవ పేరుతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు భజన, మహా మంగళ హారతి, మహా ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమాలలో యూత్ కోఆర్డినేటర్ ఎనిశెట్టి గౌరిశంకర్, జిల్లా మహిళా యూత్ కోఆర్డినేటర్ పైడి స్నేహిత, పైడి భానుశేఖర్, భూలక్ష్మి, కొండయ్య ఆసుపత్రి సిబ్బంది, శరత్‌బాబు పాల్గొన్నారు.

## 15వ వార్డులో కుక్కల ఏరివేత

**గజ్వేల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కుక్కల బెడత తీవ్రంగా ఉందని 15వ వార్డు ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగం రమేష్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి గురువారం 15 వార్డులో కుక్కల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యను చెప్పగానే స్పందించిన మున్సిపల్ కమిషనర్‌కు, 15వ వార్డు ఇంచార్జ్ జంగం రమేష్‌గౌడ్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వనం భాస్కర్, ఎల్లయ్య, యాదగిరి, బాబురావు, విఠల్ తదితరులు ఉన్నారు.

## సంపులో మహిళ మృతదేహం లభ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని బైపాస్ పక్కన గల వెంచర్‌లోని సంపులో గురువారం పోలీసులు మహిళ శవాన్ని కనుగొన్నారు. పట్టణ ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం... ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ మండలం ఈదులకుంట గ్రామానికి చెందిన జంపి బాయీ సంప్‌లో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు రెండు నెలల క్రితం జహీరాబాద్‌లో ఉంటున్న తన కుమారుడి వద్దకు వచ్చి ఈ నెల 19న అదృశ్యమయినట్లు పేర్కొన్నారు. అదృశ్యమైన జంపిబాయి కొరకు కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. గురువారం బైపాస్ పక్కలవెంచర్‌లోని సంపులో శవాన్ని కనుగొన్నట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు మడావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



భారతీ నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## రూ. కోటీ 45 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయాకాలనీల్లో 1 కోటీ 45 లక్షల రూపాయలతో నిర్వహించే పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌తో కలిసి భూమి పూజలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్‌వెల్ సొసైటీలో 23 లక్షలతో పార్కు, గోడ నిర్మాణం పనులు, ఎల్ఐజి కాలనీలో 23 లక్షలతో పార్కు పునరుద్ధరణ పనులు హెచ్ఐజి కాలనీలో 28 లక్షలతో సిసి రోడ్డు పునరుద్ధరణ, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలోని బాలవిహార్ పార్కులో 50లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణంపనులకు శ్రీకారంచుట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, నాయకులు పరమేష్‌యాదవ్, ఐలేష్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సభకు పెద్దఎత్తున తరలి వెళదాం

**-ఎమ్మెల్యే మాణిక్‌రావు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బుధవారం జహీరాబాద్-బీదర్ రోడ్డులోని హుసెళ్లి గ్రామ శివారులోని ఎస్ఎస్‌వి హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, చైర్మన్‌లు హాజరై పార్టీ నాయకులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ న్యాల్‌కల్, జహీరాబాద్, ఝరాసంగం మండలాలఅధ్యక్షులు మున్వార్ రవీందర్, తట్టు నారాయణ, వెంకటేశం, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఎల్‌చల్ నర్సింహారెడ్డి, ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ మాజీ అధ్యక్షులు నర్సింహాగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు పాటిల్, మాతంశెట్టి రాజ్‌కుమార్, యంఆర్ ప్రవీణ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, హత్తి నర్సప్ప, కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి, అశోక్, హనీఫ్ పటేల్, ఉమేష్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో యువకుల కొవ్వొత్తుల ర్యాలీ



న్యాల్‌కల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడినికి నిరసిస్తూ బుధవారం రాత్రి న్యాల్‌కల్‌లో యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద గ్రామ యువకులు క్యాండిల్‌లను వెలిగించి చేతపట్టుకుని పాకిస్తాన్‌కు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా, భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ గ్రామంలోని బైపాస్‌రోడ్డులోని మహారాష్ట్ర వీరుడు శివాజీ మహారాజ్ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

## తడ్కల్ ఎల్లమ్మ జాతరలో కుస్తీ పోటీలు



తడ్కల్‌లో ఎల్లమ్మ జాతరలో కుస్తీ పడుతున్న మల్లయోధులు

**కంగ్టి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో కొనసాగుతన్న ఎల్లమ్మ జాతరలో గురువారం కుస్తీపోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో ఆయా ప్రాంతాల నుంచి (తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర) మల్లయోధులు తరలివచ్చి కుస్తీ పట్టుపట్టారు. కుస్తీ పోటీల్లో విజయం సాధించిన మల్లయోధుడికి 5 తులాల వెండి కడియంను బహుమతిగా అందచేశారు. గ్రామం సస్యశామలంగా ఉండేలా దీవించాలని గ్రామస్థులు అమ్మవారికి జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మూడురోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయని పూజారి మేత్రి మల్లగౌడ్, సుదర్శన్‌గౌడ్ తెలిపారు. గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి జాతరకు చేరుకున్న భక్తులు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు శ్యామరావు దొర, శోభన్‌రావు దొర, పెద్దమల్లారెడ్డి, పండరినాథ్‌రావు, మనోహర్, చిన్న మల్లరెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మేగా జాబ్‌మేళాను గురువారం నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పిజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు జాబ్‌మేళాలో ప్రయోజనం పొందేలా చేశామన్నారు. జాబ్ మేళాను నిర్వహించిన కంపెనీ బాధ్యులకు కళాశాల బాద్యులు, విద్యార్థులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవిందరావు, నర్సింలు, ప్రవీణ్‌కుమార్, సతీష్‌కుమార్, రవీందర్, మహేష్, సౌజన్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** వరంగల్‌లోని ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గజ్వేల్ మండలం జాలిగామ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి చిట్యాల ఎల్లం అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణను పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్‌రెడ్డిల నాయకత్వంలో నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# భూభారతితో రైతులకు ప్రయోజనలు : ఎమ్మెల్యే





భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో అమలైన ధరణి పోర్టల్‌తో రైతులు నష్టాలకు, కష్టాలకు గురయ్యారని, రైతులు కష్టాల కడతేర్చేందుకే ముఖ్యమంత్రి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మనూర్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీరెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి హాజరై రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందన్నారు. ధరణి పోర్టల్‌లో మార్పులు, చేర్పులకు అవకాశం లేదని, భూభారతిలో చేర్పులు, మార్పులు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అధికారులకు అనుమతులు ఇవ్వడంతో రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వేచేసి కొలతలు, హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో కూడిన కార్డులు తసుకురానున్నామన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి, జిల్లా వ్యవసాయ శాఖ అదజకారి, మండల ప్రత్యేక అధికారి, రాఘుబాబు, ఏడిఓ నూతన్‌కుమార్, తహసీల్దార్ విష్ణుసాగర్, ఎంపిడిఓ అహ్మద్ హుస్సేన్, ఏఓ మహేష్‌చౌవాన్, ఏఈఓలు సంగమేశ్వర్, మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి, బోజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, న్యాయవాది వినోద్‌పాటిల్, పురంజన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, రైతులు పాల్గొన్నారు.





స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఇంటర్మీడియల్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి షేక్‌మహబూబ్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గురువారం ఘనంగా సన్మానింరు. ఎంపిసిలో 470 మార్కులకుగాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణ, మాజీ సర్పంచ్ చిన్నరెడ్డి, మిథున్‌రాజ్ పాల్గొన్నారు.

## పోయిన పర్సు అందచేసిన ఆర్టీసి అధికారులు



ప్రయాణీకుడికి పర్సు అందచేస్తున్న ఆర్టీసి అధికారులు

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో పోగొట్టుకున్న పర్సును ఆర్టీసి అధికారులు అందచేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...సిద్దిపేట నుంచి సోలాపూర్‌కు వెళుతున్న ఆర్టీసి బస్సులో సికింద్రాబాద్ నుంచి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకుడు తన పర్సును సదాశివపేట ఆర్టీసి బస్టాండ్‌లో పోగొట్టుకున్నాడు. తన పర్సు పోయిందని ప్రయాణీకుడు డిపో కంట్రోలర్ సంగన్నకు ఫోన్ ద్వార సమాచారం అందించగా బస్సులో పర్సు కోసం వెతుకగా పర్సు లభ్యమయింది. పర్సును అందుకునేందుకు సదాశివపేట బస్టాండ్‌కు ప్రకాష్ చేరుకోగా రాజు, శ్రీనివాస్‌ల సమక్షంలో పర్సును అప్పగించారు. పర్సులోని 1514 రూపాయలు, పేటిఎం కార్డులు ఉన్నట్లు అధికారులు వివరించారు.

## మల్లేపల్లిలో పంచాయతీరాజ్ దినోత్సవం



మల్లేపల్లిలో పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**కొండాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లేపల్లిలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పంచాయతీకార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామంలో ప్లాస్టిక్‌ను నిషేదిస్తూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా మల్లేపల్లి ఉండేలా చూడాలని తీర్మనించారు. వేసవి కాలంను దృష్టిలో పెట్టుకుని మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్థులు కృష్ణ, పెంటయ్య, ప్రవీణ్‌రాజ్, కమలమ్మ, శాంతమ్మ, సుజాత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌ను తనిఖీ చేసిన సీఈఓ

**కంగ్టి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జడ్పీ సిఈఓ కే జానకిరెడ్డి పరిశీలించారు. మండల పరిషత్ వార్షిక తనఖీలో భాగంఆ కార్యాలయానికి చేరుకున్న జానకీరెడ్డి పంచాయితీరాజ్ దినోత్సవాన్ని పురష్కరించుకుని కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరింటిడెంట్ సూర్యకాంత్, నాగేందర్, సీఈఓ సిసి రవికుమార్, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న సీఈఓ జానకిరెడ్డి



ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## 6వ రోజుకు చేరుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె

**చౌటకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల సాధనకై కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె గురువారంతో 6వ రోజుకు చేరుకుంది. ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన గేటువద్ద నిరవధిక సమ్మె కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. సమ్మెలో భాగంగా గురువారం ఎమ్జీ చైర్స్-ఎమ్జీ ప్రామిసెస్ అనే నినాదంతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల స్థానాలకు ప్రత్యామ్నాయంగా తమను నియమించాలని నిరసనలో పాల్గొన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు కోకారు. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందేందుకే నిరవదిక సమ్మెకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు బేసిక్ పే, డీఏ, మూడు శాతం హెచ్ఆర్ఏ చెల్లించాలని వినతి చేశారు. సమ్మెకు డీటీఎఫ్ జిల్లా నాయకులు వినోద్, బి సంగమేశ్వర్‌లు మద్దతు పలికారు.

## చౌటకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చౌటకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మల్లారెడ్డి

**చౌటకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో డీసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మకమిటీ చైర్మన్ టి మల్లారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కావదద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యంను తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలని మండల రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ భానూరి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, గోవర్ధన్, శ్రీహరి, రామాగౌడ్, లక్ష్మారెడ్డి, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, అబేద్ హుస్సేన్, కైసర్, దప్పు శంకర్, ఆగమయ్య, రైతులు లక్ష్మారెడ్డి, జనార్ధన్, దేవయ్య, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు

**గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి**

**వర్గల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** రోడ్లపై ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది చనిపోతున్నారని, సాధ్యమైనంత వరకు రైతులు రోడ్లపై ధాన్యం పోయవద్దని గౌరారం ఎస్ఐ బి.కరుణాకర్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహన దారులు రాత్రి సమయాల్లో అది గమనించక ప్రమాదాలకు గురవుతున్నారని, దీనివల్ల కొంతమంది గాయాలకు గురవుతుండగా మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్లపై ధాన్యం కుప్పలు పోసి రాత్రి సమయంలో నల్లకవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులు బావుల వద్ద లేదా ఇండ్ల వద్ద, వేరే ప్రదేశాలలో ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని సూచించారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

**-గుంటుకు శ్రీనివాస్**

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డులో గల సబ్‌స్టేషన్ వద్ద కేశమైన భాస్కర్, రాజశేఖర్, బూపతి సురేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం గుంటుకు శ్రీనివాస్ ప్రారంభించి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న క్రమంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచినీరు అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు, తిరుపతి, సంగుపల్లి బీరయ్య, చుంచు యాదగిరి, వడ్ల రాజయ్య, ఎర్రం రాజు, నల్లవెల్లి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వతభవనాలు నిర్మించాలి

## కలెక్టర్‌కు చౌటకూరు గ్రామస్థుల వినతి



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న చౌటకూరు గ్రామస్థులు

**చౌటకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల కార్యాలయాలకు కేడర్ స్ట్రెంత్‌ను ఇవ్వాలని గ్రామస్తులు గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు హాజరైన కలెక్టర్‌కు కలుసుకుని వినతి పత్రం అందచేసి ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించాల్సి వస్తోందని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తుండటంతో ప్రభుత్వ సేవలను ప్రజలు సక్రమంగా అందుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవానాలు నిర్మించి రెగ్యులర్ అధికారులను నియమించాలని వినతి చేశారు.

గ్రామంలోని కింది బజార్‌లో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద మురుగు నీరు ప్రవహిస్తోందని, కాలువను తవ్వి అలాగే వదిలేశారని పేర్కొన్నారు.



తెల్లాపూర్ నైబర్ హుడ్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ దృశ్యం

## నైబర్‌హుడ్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

**రామచంద్రాపురం, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి తెల్లాపూర్ నైబర్‌హుడ్ ఆధ్వర్యంలో శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో ఆసువులు బాసిన వారికి సంతాప సూచకంగా 5 నిమిషాలు మౌనం పాటించారు. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీలో చిన్నారులు జాతీయ జండాను చేతబూని ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో చిన్నారులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పహల్గం ఘటనను ఖండించిన బలరాం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పహల్గంలో తీవ్రవాదులు జరిపిన మారణకాండను బిజెపి జిల్లా కౌన్సిలర్ సభ్యులు, శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఉగ్రవాదులను పట్టుకుని బహిరంగంగా ఉరి తీయాలన్నారు. జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం మరో మారు ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని బలరాం సూచించారు.

## ఉగ్రదాడిని ఖండించిన సిపిఎం

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవారులు జరిపిన దాడిని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్‌కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 27 మందిని దారుణంగా హతమార్చిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిని ప్రతి భారతీయుడు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్ర దాడిని పిరికిపందల చర్యగా ప్రవీణ్‌కుమార్ అభివర్ణించారు.

## మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్‌స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తిచేసిన లేదా తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకోసం సాఫ్ట్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశాలపై ఐదు రోజులపాటు నిర్వహించబోయే ఉద్యోగ కల్పన శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమాన్ని మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువత దీనికి అర్హులని, శిక్షణ పూర్తైన తర్వాత వార్షికంగా రూ. 2 నుండి 3 లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకే కాకుండా, ఆసక్తి కలిగిన ఇతర యువత కళాశాల అధ్యాపకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. శిక్షణ కార్యక్రమం మే 2 నుండి 6వ తేదీ వరకు, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరఫున శిక్షణ మేనేజర్ సుజన్ తరగతుల నిర్వహణతోపాటు, శిక్షణ అనంతరం లభించే ఉద్యోగావకాశాలపై సమగ్ర సమాచారం అందించారు. శిక్షణకు సమన్వయకర్తలుగా కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు కాశీవిశ్వనాథ్, నరేష్‌గౌడ్, చంద్రశేఖర్, నిదర్శిని వ్యవహరిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, కోఆర్డినేటర్ డా.ఎన్.తిరుమల్‌రెడ్డి, అంజయ్య, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ అధికారులు బాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు భూభారతిపై అవగాహన సదస్సు

**హవేలీఘన్పూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై నేడు 25న హవేలీఘన్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సింధు రేణుక తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఆర్డీవో పాల్గొంటారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు రైతులు అధికారులు పాల్గొని భూభారతి సదస్సులో రైతులకు ఉన్న సందేహాలను తెలుసుకోవాలని తెలిపారు.

## సిసి కెమెరాలు బహూకరించిన పూర్వ విద్యార్థులు

**మనూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యాసంవత్సంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.20 వేల విలువగల సిసి కెమెరాలను బుధవారం బహుకరించారు. పాఠశాలకు సిసి కెమెరాలను బహుకరించిన పూర్వ విద్యార్థులను మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్ ప్రత్యేకంగా అభినందించారు. తన విన్నపం మేరకు పూర్వ విద్యార్థులు పాఠశాలకు సిసి కెమెరాలను అందించడం ఆనందంగా ఉందని రాజశేఖర్ శెట్కార్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్‌కుమార్, ఉపాధ్యాయులు సిహెచ్ నర్సప్ప, అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**పుల్‌కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముదిమాణిక్యంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోషకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు వేసవి సెలవులు ప్రారంభం అయినందున ఇండ్లలో నిత్యం ఉదయం విద్యార్థులను ఉదయం 5 గంటల నుంచి 6గంటల వరకు చదువుకునేలా చూడాలని సూచించారు. వేసవిలో ఎండలు దంచికొడుతున్నందున విద్యార్థులు అనవసరంగా బయటకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈత కొట్టేందుకు చెరువుల వైపు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకోవడంతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, మధ్యాహ్న భోజనంను అందుకుంటారని, ప్రయివేటు పాఠశాలల్లో వేలకు వేలు కట్టి చదువుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

## నేడు న్యాల్‌కల్‌లో భూభారతిపై అవగాహన సదస్సు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 25న న్యాల్‌కల్‌లోని బిబిసి ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సుకు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, అదనపు కలెక్టర్‌లు హాజరువుతున్నారన్నారు. అవగాహన సదస్సుకు మండలంలోని ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని చట్టంపై అవగాహన పొందాలన్నారు.

## సొంత నిధులతో బోర్లు వేయించిన ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ నేత డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి సొంత నిధులతో బోర్లను డ్రిల్ చేయించారు. కాలనీలో పూజలు నిర్వహించి బోర్లు వేయించారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్‌రాష్ట్ర చైర్మన్ భీమయ్య, కాంగ్రెస్ నేత పట్లోళ్ల శ్రీకాంత్‌రెడ్డి, యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, అశ్విన్‌పాటిల్, ప్రతాప్‌రెడ్డి, అరుణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జి.కిరణ్‌కుమార్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ అసెంబ్లి అధ్యక్షులు జమిలాలోద్దిన్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులుజావిద్, బి మల్లికార్జున్, అక్బర్, హర్షద్ పటేల్, ముస్తఫా, నిజాం, బర్కత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తొగర్‌పల్లి అంగన్‌వాడిలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**కొండాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 5 సంవత్సరాల వయసు నిండిన చిన్నారులకు అసైన్‌మెంట్ కార్డులు అందచేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విమల, అంగన్‌వాడి టీచర్‌లు స్వప్న, లలిత, చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.